సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

అదిలాబాద్ - మంచిర్యాల

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 22 జనవరి 2025 , పేజీలు 07



# పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా




## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి పారదర్శకమైన లబ్దిదారుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల శ్రీరాంపూర్ కాలనీ 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

మిగితా..2లో

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల

# ఫలాలు అందుతాయి

## - జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**ఇంద్రవెల్లి,జనవరి 21 మేజర్ సూర్య న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని సమ్మక్క, పిప్పిరి గ్రామాలలో నాలుగు సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికీ సంక్షేమ పథకాలు 100శాతం అందుతాయని,ఇందులో ప్రజలేవరు ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డిఆర్డిఏ పిడి రవీందర్ రాథోడ్,ఎంపీఓ ధర్మజీవన రెడ్డి,ఏపీఓ జాదవ్ శ్రీనివాస్, ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,ఎంపీడీఓ భాస్కర్,వ్యవసాయ మండల అధికారి గణేష్ రాథోడ్, గ్రామపటేల్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**సోన్,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంతో పాటు మాదాపూర్,పాక్ పట్ల, లోకల్ వెల్మల్,ఓల్డ్ పోచంపాడు, గాంధీనగర్,సిద్దులకుంట,జాఫ్ర పూరు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేసిన బిజేఎల్పి నేత ఎమ్మెల్యే,ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేజీబీవీ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ. 40 లక్షలు మంజూరు చేసినట్లు, త్వరలో పనులు ప్రారంభించాలని అన్నారు. ( మిగితా...2లో )



# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**బెజ్జూర్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూరు మండలములోని బారెగూడ గ్రామంలో మంగళవారం బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు.అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయి(16),అదే గ్రామానికి చెందిన ఓ అబ్బాయితో బాల్య వివాహం చేయడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేయగా విషయం తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు అక్కడికి వెళ్లి వివాహాన్ని నిలిపివేశారు.బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆపరేషన్ స్మైల్ 11లో భాగంగా కాగజ్ నగర్ డివిజన్ టీం సహాయంతో బాల్య వివాహాన్ని అడ్డుకొని,ఇరు కుటుంబాల పెద్దలకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఆపరేషన్ స్మైల్ టీం ఇన్చార్జి ఎస్ఐ దుర్గం రాజయ్య తెలిపారు.బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని,అమ్మాయిలకు 18,అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు.అనంతరం అమ్మాయిని బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ కరుణ,సత్య,జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ ఝాన్సి రాణి,పోలీసు సిబ్బంది మౌనిక,విజయ్,శంకర్ పాల్గొన్నారు.






# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీలో జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పునరుద్ఘాటించారు. ప్రజల దగ్గర నుండి సంక్షేమ పథకాలపై అభిప్రాయ సేకరణ సర్వే కు సంబంధించి జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో డిఆర్డిఓ దత్తారంతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా కింద సాగు భూములకు మాత్రమే భరోసా మొత్తాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాళ్లగుట్టలు, వెంచర్లు, ప్లాట్లు లాంటి భూములను గుర్తించడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పైగా పని చేసిన కుటుంబాలను గుర్తించడం జరిగిందని వీరికి సంవత్సరానికి 12,000 చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రతి ఇంటికి అధికారులు సర్వే చేయడం జరిగిందని వివరించారు. దీని ప్రకారం అర్హులైన వారిని కానీ వారిని గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారి జాబితాను గ్రామసభలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చదివి వినిపించడం జరుగుతుందని ఏదైనా అభ్యంతరాలు ఉంటే ప్రజలు తెలియజేయాలన్నారు. వాటిని సభలో నమోదు చేసి క్షేత్రస్థాయిలో మరోసారి అటువంటి వాటిపై సర్వే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాబితాలో లేని వారు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయకు ప్రత్యేక సెల్ లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం 22 జనవరి 2025

# పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితా

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్ళు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే-అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్దిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల


# పరిష్కారం కోసమే సిజిఆర్ఎఫ్

**తిర్యాణి జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసమే కన్స్యూమర్ ఫోరమ్ సి జి ఆర్ ఎఫ్) పనిచేస్తుందని, సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. మంగళవారం రోజున ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని తిర్యాని, జైనూర్, కేరమేరి, సిర్పూర్ యు మరియు లింగాపూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తిర్యానీ మండల సబ్స్టేషన్లో నిర్వహించారు. వినియోగదారుల ఫిర్యాదులను రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. పలువురు వినియోగదారుల నుండి




ఫిర్యాదులను అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యుత్ వినియోగదారులకు ఏ సమస్యలు ఉన్న కన్స్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు ముఖ్యంగా రైతులకు సంబంధించి, లూప్ లైన్, విద్యుత్ సరఫరా లో హెచ్చుతగ్గులున్న మొదటగా ఆయా ఆయా మండలాల విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని వారు



నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కరించలేని ఎడల కన్స్యూమర్ ఫోరంలో రైతులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతులే కాకుండా ఇతర రకాల వినియోగదారులకు కూడా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆయా మండలాల్లో విద్యుత్ నియంత్రిక వద్ద కంచెలను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. వినియోగదారుల కు ఏ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. విద్యుత్తును పొదుపుగా వాడడంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ పురోగతికి ప్రజలంతా సహకరించాలని కోరారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో 8 జిల్లాలు ఉంటాయని ప్రతి నెలలో ఈ 8 జిల్లాల వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. తేదీ 22 నాడు ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు అక్కడి ప్రజలు, రైతులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ మెంబర్స్ సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజా గౌడ్, ఎసి శేషారావు, డి ఇ ఈ జీవరత్నం, ఏవో లక్ష్మి కుమార్ ఏ ఏ ఓ తుకారం, ఏ డి ఇ శ్రీనివాస్, ఎఇ రరవీందర్, ఆయా మండలాల విద్యుత్ శాఖ అధికారులు తిర్యాణి విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి....**

మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు, శంఖుస్థాపన చేశారు. అనంతరం మున్నూరు కాపు, రజక సంఘ భవనాలు, ఎస్సీ స్మశాన వాటిక ,ప్రహరీ, రోడ్డుకు నిధులు మంజూరు చేశారు. నిర్మల్ నియోజకవర్గంలో ప్రస్తుతం 850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు కోసం పెద్దన్న గా అహర్నిశలు శ్రమిస్థానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఆరు గ్యారంటీ పథకాలను ఏ ఒక్క పథకం కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి నియోజక వర్గానికి రావాల్సిన వాటా తెస్తామన్నారు. నియోజక వర్గంలో ప్రతీ మారుమూల గ్రామాలకు రోడ్డు, త్రాగునీరు, కనీస సౌకర్యాల కల్పన కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హు లందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. సంక్షేమ పథకాలు రాని వారి గురించి గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లేష్, ఆర్ఐ అలీ మున్నీసా, ఏఈఓ ఉమామహేశ్వరి బిజెపి నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,రావుల రాంనాథ్, మెడి సెమ్మ రాజు, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, జక్క రాజేశ్వర్, సరికెల గంగన్న, హరీష్ రెడ్డి నరేష్, బిజెపి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సూర్యనగర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

**బోథ్ జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని సాకేర గ్రామపంచాయతీ పరిధిలో గల సూర్యనగర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చెయ్యాలని ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గ్రామపెద్దలు తెలపడం జరిగింది. తమ గ్రామంలో గిరిజనలకు చెందిన 120 కుటుంబాలు,హరిజనలకు చెందిన 40 కుటుంబాలు కలవని, తమ గ్రామంలో ఓటర్ల సంఖ్య 520 గా ఉందని, ఇందులో జనాభా చిన్న పెద్ద 818 కలరని అన్నారు.తమ గ్రామంలో ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రం ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ భవనము స్వయం సహాయక మహిళా సంఘాలు 16 ఉపాధి హామీ పథకములో అమలులో ఉంది ఇంతే కాకుండా గ్రామపంచాయతీ నిర్మాణము కొరకు ఐదు గుంటలు స్థలం గ్రామం నాకు సంబంధించిన ఎకరముల 4-12 గుంటలు ప్రభుత్వ భూమి కలదని తెలిపారు. తమ గ్రామము మీదుగా రాష్ట్ర రహదారి కలదు ఎక్స్ రోడ్ నుండి కిన్వట్ పోయే రహదారి ఉన్నది ఎన్నికల పోలింగ్ కేంద్రం మా గ్రామంలోనే ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దరావత్ గుండే రావ్, జాదవ్ గోపాల్ దరావత్ రమేష్ జాదవ్ గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు

# ఎంపికైన కిష్టాపూర్ విద్యార్థిని

**జన్నారం, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కిష్టాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అరవింద్ రాణి రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపికైంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో హెల్ట ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో అరవింద్ రాణి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజన్న తెలిపారు. ఎంపికైన అరవింద్ రాణి ని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య అలాగే పాఠశాల ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్, జాడి మురళి, ప్రకాష్ నాయక్ , రాజన్న, గోవర్ధన్లు అభినందించారు.




# అర్హులైన అందరికీ పథకాలు

## అమలవుతాయి ఎమ్మార్వో రాజ్ మోహన్

**తలమడుగు,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు కంగారు పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలను అమలుపరిచే దిశగా ముందుకు సాగుతుందని తహసిల్దార్ రాజ్ మోహన్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పథకాలపై గ్రామ సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం రోజు తలమడుగు మండలంలోని బరంపూర్, కోడద్,మరియు కోసాయి, అర్లి (కే) గ్రామాలలో రేషన్ కార్డుల పై రైతు భరోసా పై



ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై గ్రామసభలను నిర్వహించడం జరిగింది. రేషన్ కార్డులో పేర్లు రాని వాళ్ళు కూడా కంగారు పడాల్సిన అవసరం లేదని యాడింగున్న కొత్త రేషన్ కార్డులు కావాలనుకున్న దరఖాస్తులు గ్రామపంచాయతీలో అందజేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కు గ్రామసభల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ మోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ వినోద్ , జూనియర్ అసిస్టెంట్ సాయిరాం, నరేందర్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు గ్రామస్తులు తదితరులున్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావుతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా సిద్ధం చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వ్యవసాయ- ఉద్యానవన, గ్రామీణ నీటి సరఫరా మిషన్ భగీరథ, అటవీ, విద్య, బ్యాంకింగ్, పశు వైద్య శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి సాధించిన ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని, ప్రసంగ ప్రతి, దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతరత్రా అన్ని కార్యక్రమాల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పురపాలక సంఘాల అధికారులు వేడుకలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్చాలు, వేదిక తయారీ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల జాబితాలో వివరాలు రాని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల కొరకు జాబితాలో వివరాలు రాని అర్హులైన అభ్యర్థులు గ్రామసభలు, వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో బెల్లంపల్లి ఆర్డిఓ హరికృష్ణ, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత లతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రానివారు దరఖాస్తు తీసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజాపరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే -అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, అర్హత మేరకు అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.



# బంగారు పతక విజేతలకు జిఎం అభినందన

**మందమర్రి,జనవరి21,సూర్య మేజర్ న్యూస్**
ఈ నెల 13వ తారీఖు నుండి 15 వ తారీఖు వరకు కలకత్తాలోని అస్సాం సోల్ లో జరిగిన కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ చాటి సింగరేణిలో మొదటి సారి ఆర్కెస్ట్రా విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్న సింగరేణి కళాకారులను జిఎం జి దేవేందర్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిఎం జి దేవేందర్ పాల్గొని విజేతలను ఉద్దేశించి మాట్లాడుతూ ముమ్ముందు మరిన్ని పథకాలు సాధించి సింగరేణికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఆర్కెస్ట్రా టీం కెప్టెన్ డేవిడ్ సన్, హేమంత్, ప్రభాకర్, సుదర్శన్, రాజేశ్వరరావు, అనిల్, సురేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

**సారంగాపూర్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**



సారంగాపూర్ మండలంలోని తాంద్ర. జి గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో జనవరి 24, శుక్రవారం జరుగబోయే గ్రామ సభ కార్యక్రమాన్ని తాంద్ర. జి గ్రామ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ అన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకలకు ఆన్ లైన్ జాబితా లో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వం పథకాల అమలుపై గ్రామసభలు

**జన్నారం, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ పథకాలు అమలు కోసమే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. దేవుని గూడా, కొత్తపేట,కామన్‌పల్లి, కవ్వాల్, రాంపూర్, తిమ్మాపూర్, మహమ్మదాబాద్,



రోటి గూడ, బాదంపల్లి, చింతలపల్లి, మల్యాల, సింగరాయపెట్, చింతగూడ, లింగయ్య పల్లె, కలమడుగు, మురిమడుగు, బంగారు తండా, హాస్టల్ తండా, మొర్రిగూడ , టీజీ పల్లె, లోతొర్రె, తపాలాపూర్, వెంకటాపూర్ గ్రామాలలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన వారి అందరికీ అందేటట్లు జరుగుతుందని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని వారు ప్రస్తుతం గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హులైన వారందరికీ ఈ పథకాలు అందేటట్లు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పలు గ్రామాలలో పలు సమస్యలపై అధికారులను గ్రామస్తులు నిలదీశారు. గ్రామస్తులకు సర్ది చెప్పడానికి అధికారులు కొంత ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఈ గ్రామ సభలలో ఎంపీడీవో శశికళ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు భానుచందర్, గంగ రాజా, మండల పరిషత్ సూపరింటెండెంట్ నాగభూషణ్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణాధికారులు సాయి, త్రి సంధ్య, లవన్, దివ్య, సయ్యద్ అక్రముల్లా ఖాన్, ఎంపీఓ జలంధర్, డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్, వ్యవసాయ అధికారి సంగీత తదితరులు పాల్గొన్నారు.

# గట్రావుపల్లికి బస్సు నడిపించండి

**కాసిపేట,జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండలంలోని గట్రావుపల్లి గ్రామానికి మంచిర్యాల డిపో నుండి బస్సు నడిపించాలని డిపో మేనేజర్ జనార్ధన్ కు తెలంగాణ ఆల్ ఇండియా బిసి,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు అటుకపురం రమేష్ వినతి పత్రం ఇచ్చారు. గత కొన్ని నెలలుగా గ్రామానికి బస్సు రావట్లేదని, బస్సు రాకపోవడంతో గ్రామస్తులు మంచిర్యాల వెళ్లాలంటే దేవాపూర్ వెళ్లి బస్సు ఎక్కాల్సి వస్తుందని తెలిపారు. గ్రామస్తులు ఇబ్బంది పడుతుండటంతో మేనేజర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాం- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు.మంగళవారం నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు, గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత



కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్నా కళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్లు రాజు, సంతోష్, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

### పదవ తరగతి పరీక్షలపై

# సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం

**- పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ ,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలాని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో మొత్తం 9127 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధం చేయాలనీ సూచించారు. ప్రతి పాఠశాలలో ఈ నెల చివరి నాటికీ 10వ తరగతి సిలబస్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని, పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అనంతరం పాఠశాలల వారిగా పదవ తరగతి విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు పద్మ, సలోమి కరుణ, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

### గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పరేడ్ నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల వారిగా చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పరేడ్ నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని స్వాతంత్ర సమరయోధులను, ప్రముఖులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. పలు శాఖల ఆధ్వర్యంలో శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభా వేదిక సమీపంలో అంబులెన్స్, అత్యవసర మందులు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు, అధికారులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పి ఉపేంద్రా రెడ్డి, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




---

### క్యాతనపల్లి మున్సిపాలిటీలో

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం సాయంత్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, ముందుగా 22 వ వార్డులో ఉన్న మసీదును సందర్శించి ప్రార్థనలు చేశారు, అనంతరం 22వ వార్డ్ లో వాకింగ్ ట్రాక్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది, 22వ వార్డులోనీ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం నుంచి భగత్ సింగ్ నగర్ సింగరేణి క్వార్టర్స్ కు సిసి రోడ్ డిఎంఎఫ్టి నిధుల నుండి రోడ్డు మంజూరై కూడా నిర్మించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకురావడం జరిగింది, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ని వివరణ కోరగా సీసీ రోడ్డు నిర్మాణానికి సింగరేణి సంస్థ నుండి అవసరమైన అనుమతి కొరకు చర్చలు జరుగుతున్నాయని త్వరలో సీ సీ రోడ్డు పనులను చేపడుతామని తెలియజేశారు, అనంతరం స్థానిక రాజీవ్ చౌక్‌లో కొత్తగా నిర్మించబోతున్న బస్ షెల్టర్ పనులను ప్రారంభించారు, అదేవిధంగా డిఎంఎఫ్టి నిధులతో 16వ వార్డు, 10వ వార్డులలో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజుతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ వార్డు కౌన్సిలర్లు మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ -ఆసిఫాబాద్ ఏ.ఎస్పి చిత్తరంజన్

**జైనూర్ జనవరి 21 మేజర్ సూర్య న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశానుసారం మంగళవారం అసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపిఎస్ ఆధ్వర్యంలో జైనూర్ సర్కిల్ ,ఇతర పోలీస్ సిబ్బందితో జైనూర్ మార్కెట్ ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ ఐపిఎస్ మాట్లాడుతూ.భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య , మతఘర్షణలు జరగకుండా ప్రజల భద్రత కోసమే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ద్వారా ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా ప్రజలు కూడా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా తమ సమస్యలను శాంతిపుర్వకంగా, ప్రజాస్వామ్య మార్గంలో అధికారులకు నివేధించి పరిష్కరించుకోవాలని దానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జైనూరు సీఐ రమేష్ , డి.సి.ఆర్.బీ సీ.ఐ సంపత్ , జైనూరు ఎస్సై సాగర్ ,లింగాపూర్ ఎస్ఐ గంగన్న, పి ఎస్ఐ లుపాషా, అనిల్ ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది 120 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే సహకారంతో రైతులకు అండగా ఉంటా - మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ


**జన్నారం, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ సహకారంతోనే రైతుల కష్టాలను తీరుస్తానని జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలను మంగళవారం జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మారుమూల గ్రామమైన లోతొర్రె లో జరిగిన గ్రామసభలో లక్ష్మీనారాయణ పాల్గొని గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అందే విధంగా చూస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే సహకారంతో అమలు చేసి తీరుతామని అన్నారు. రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు. లోతొర్రె గ్రామానికి ఇక కష్టాలు తీరినట్లేనని, గ్రామానికి బ్రిడ్జితోపాటు బీటీ రోడ్డు మంజూరు అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఇటీవల జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి లోతొర్రె కు వచ్చిన సందర్భంగా ఆదివాసీలు లక్ష్మీనారాయణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్ ఐ బానుచందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు సోయం అర్జున్, మందాడి నానేశ్వర్, యశ్వంత్ రావు, బోడ శంకర్, సంపత్ రావు, గంగారం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**కాసిపేట,జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న



హనుమాన్ దేవాలయానికి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ రూ. 10 వేలు విరాలాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, ఇంగు నారాయణ, పట్టెం రాజేష్ పాల్గొన్నారు.

## బడి బయట పిల్లల సర్వే

**కాసిపేట,జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

బడి బయట పిల్లల సర్వేలో భాగంగా 6 నుంచి 14 సంవత్సరాలు, 15 నుంచి 19 సంవత్సరాల మధ్యలో ఉన్న విద్యార్థులను దేవాపూర్ కాంప్లెక్స్ హ్యాబిటేషన్ లోని చింతగూడెంలో ముగ్గురు విద్యార్థులు, మద్దిమడుగు ఇద్దరు విద్యార్థులు, దేవాపూర్ లో ఆరుగురు విద్యార్థులు, పెద్దాపూర్ లో ఇద్దరు విద్యార్థులను గుర్తించి, విద్యార్థులను దగ్గరలో ఉన్న పాఠశాలల్లో చేర్పించటం జరిగిందని దేవాపూర్ కాంప్లెక్స్ సిఆర్పి మంతెన రమేష్ తెలిపారు. విద్యార్థుల వివరాలను ప్రబంద పోర్టల్ నమోదు చేసి , వివరాలన్నిటిని మండల విద్యాధికారికి ,జిల్లా విద్యాశాఖ అధికారికి ఇచ్చినట్లు రమేష్ తెలిపాడు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**కడెం,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలంలోని పాండవపూర్ గ్రామానికి చెందిన మల్లపేల్లి భూమన్న ఈనెల 19న ఎక్సల్ వాహనంపై ఉట్నూర్ సాలేవడకు వెల్తుండగ మార్గం మధ్యలోని ఉడుంపూర్ వద్దనున్న స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో తీవ్రగాయాలైన భూమన్నను కుటుంబీకులు నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుండగా చికిత్స పొందుతూ భూమన్న మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి రజవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమన్నారు.

## తోషంలో ప్రజా పాలన ప్రత్యేక గ్రామ సభ

**గుడిహత్నూర్, జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభ తోషం గ్రామపంచాయతీ నందు నిర్వహించడం జరిగిందని ప్రత్యేక అధికారి మాణిక్ ప్రభు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల యొక్క జాబితాను గ్రామ సభకు సమర్పించడంతోపాటు, దరఖాస్తులు కూడా స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో , ఎ .ఓ రమేష్ , ఏఈఓ స్రవంతి ,పంచాయతీ సెక్రటరీ పురుషోత్తం, ఆర్.ఐ అరుణ్ , డి . కేశవ్, టీ.ఎ ప్రతిభ, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజ్యంగా గౌరవం దినోత్సవం ఘనంగా నిర్వహించాలి- బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి.

**మంచిర్యాల టౌన్, జనవరి 21,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల బీజేపీ జిల్లా కార్యాలయం లో భారత దేశం 75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి బూత్ స్థాయిలో "రాజ్యాంగ గౌరవ దినోత్సవం" కార్యక్రమం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జనవరి 22,23 తేదీల్లో ఎస్సీ,ఎస్టీ ప్రజలతో సమావేశం నిర్వహించాలి,24,25 తేదీల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్లో రాజ్యంగం పట్ల బీజేపీ నిబద్ధతను యువతలో ప్రచారం,26 వ తేదీన గణతంత్ర దినోత్సవం ప్రతి బూత్ లో ఘనంగా నిర్వహించాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజనీష్ జైన్,పట్టి వెంకట కృష్ణ,దుర్గం అశోక్, ఆరుముళ్ల పోషం,నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, తుల ఆంజనేయులు,జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

### -ఆడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ

**వాంకిడి జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రం ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఆడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు పథకాల కోసం అర్హుల ఎంపిక కోసం మంగళవారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించగా బంబారలో నిర్వహించిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ హాజరై ప్రజలకు పలు సూచనాలు చేశారు. జాబితాల్లో పేర్లు రాని వారు ఆందోళన చెందకూడదని. ప్రభుత్వం మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. మంగళవారం బంబారతో పాటు ఖమాన, ధాబా, దొడ్డిగూడ, లెండిగూడ, చౌపనగూడ, పిప్పర్ గోంది, సరాండి, గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు. ఎలాంటి ఆందోళన ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిఎల్పివో ఉమర్, ఎమ్మార్వో రియాజ్ అలీ, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, ఏవో గోపికాంత్, వ్యవసాయ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.




## అంగన్వాడీ పిల్లలకు దుస్తుల పంపిణి

**సారంగాపూర్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని తాండ్ర జి గ్రామంలో అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు 32 జతల దుస్తులు పంపిణీ చేసిన



అంగన్వాడి టీచర్ వనజ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి కలిసి దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుశీల మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు సరస్వతి కెనాల్ లో పడి వ్యక్తి మృతి


**సోన్, జనవరి 21 సూర్య మేజర్ న్యూస్:**

వ్యక్తి ప్రమాదవశాత్తు సరస్వతి కెనాల్ లో పడి మృతిచెందినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన మృతుడు కుమ్మరి అలియాస్ పోతుగంటి చిన్న గంగారం (52) అనే వ్యక్తి సోమవారం సాయంత్రం తన తోటలోని కరెంటు మోటార్ బందు చేస్తానని వెళ్లి, బందు చేసి తిరిగి తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్స్ఎల్ పై వస్తుండగా సరస్వతి కాలువ ఒడ్డు పై తన మోటార్ సైకిల్ కి అడవి పంది అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు తన మోటార్ సైకిల్ తో పాటు కాలువ లో పడి నీటిలో మునిగి చనిపోయినాడని, తన శవం కోసం వెతుకుచుండగా మంగళవారం దొరికినాడని మృతుని భార్య అమృత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపి తెలిపారు.

## దేశం కోసం ధర్మం కోసం ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ర్యాలీ

**తిర్యాణి జనవరి 21 సూర్య మేజర్ న్యూస్**

దేశం కోసం ధర్మం కోసం దేశంలోని హిందువులంతా ఏకం కావాలని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో తెలియాలి మండలంలో మారుమూల ప్రాంతమైన రొంపల్లి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ




సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో ర్యాలీలో పాల్గొని సమీపాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యనగరం నుంచి విచ్చేసిన ఉపాసకులు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు హిందూ మతం యొక్క హితి సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసం అశోక్, సత్యనారాయణ, అరుణ్, రొంపల్లి గ్రామస్తులు ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### - తిర్యాని ఎంపీడీవో మల్లేష్

**తిర్యాణి జనవరి 21 సూర్య మేజర్ న్యూస్**

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు కూడా నిరాశకు లోను కాకూడదని తిర్యాని ఎంపీడీవో మల్లేష్ అన్నారు.



మంగళవారం రోజున మండలంలోని గోవేన గ్రామపంచాయతీలో గ్రామసభను నిర్వహించి, అర్హుల పేర్లను ప్రకటించారు. ఈనెల 26 తేదీ నుండి ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు ఆత్మీయ భరోసా నాలుగు పథకాలు ప్రారంభం కాబోతున్నాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


### జాబితాలో వివరాలు రాని వారి నుండి

# దరఖాస్తులు స్వీకరించాలి

**- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టిన రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియలో భాగంగా గ్రామసభలు, వార్డు సభలలో చదువుతున్న జాబితాలో వివరాలు రాని వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ–శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై కొనసాగుతున్న సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 4 పథకాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల 938 సభలు జరుగగా, గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని, ఈ నెల 24వ తేదీ వరకు సభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆయా సభలలో చదువుతున్న జాబితాలో వివరాలు రాని వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని, ప్రశాంతంగా సభలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ఫలాలు అందే వరకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలపై నిర్వహిస్తున్న సభలలో జాబితా వివరాలను చదివి వినిపించాలని, ఈ క్రమంలో వచ్చిన అభ్యంతరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రేషన్కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, జాబితాలో వివరాలు రానివారు ఆందోళన పడవలసిన అవసరం లేదని, గ్రామసభలు / వార్డు సభలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామ/వార్డు సభలో అర్హులుగా ఉండి జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను సభలలో చదివి వినిపించాలని, అర్హుల జాబితాలో పేర్లు రానట్లయితే దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన గ్రామ సభలు / వార్డు సభలలో అర్హుల జాబితా చదివి వినిపించి జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ / వార్డు సభల నిర్వహణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, జాబితాపై వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో

## గ్రామసభలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామసభలు, వార్డు సభలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై కొనసాగుతున్న గ్రామసభలలో ప్రజల నుండి వచ్చిన స్పందన, అభ్యంతరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ఫలాలు అందే వరకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలపై నిర్వహిస్తున్న సభలలో జాబితా వివరాలను చదివి వినిపించాలని, ఈ క్రమంలో వచ్చిన అభ్యంతరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని, జాబితాలో వివరాలు రానివారు గ్రామసభలు / వార్డు సభలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామ/వార్డు సభలో అర్హులుగా ఉండి జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను సభలలో చదివి వినిపించాలని, అర్హుల జాబితాలో పేర్లు రానట్లయితే దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం మొదటి రోజు 93 గ్రామ సభలు, 24 వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సభలలో అర్హుల జాబితా చదివి వినిపించి జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ / వార్డు సభల నిర్వహణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని,జాబితాపై వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా

# రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం

**- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై ప్రమాదకర మలుపులు, బ్రేక్ డౌన్ ప్రాంతాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సరైన స్థితిలో పని చేస్తున్నాయో లేదో పరిశీలించాలన్నారు. ప్రధాన రహదారుల వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అధిక వేగంతో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను సూచించడానికి బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలు, కాలేజీల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలి

# లేకుంటే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదు

**- కొండు బానేష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.**

బెల్లంపల్లి, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్:

మంచిర్యాల జిల్లా భీమిని మండలం వడాల గ్రామంలో మంగళవారం రోజున కొండు బానేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిందని మూడు విడతలుగా మొదటి విడత లక్ష రూపాయల వరకు రెండవ విడత 15 వరకు మూడవ విడత రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తా అని ఇంకా పూర్తి గా చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చిన ప్రకారం పూర్తిస్థాయిలో రైతులందరికీ ఖాతాలో రెండు లక్షల రూపాయలు వేయాలని పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని చాలా మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు, చేస్తున్నారని బ్యాంకులో అప్పు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుంటే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామెర విఠల్ రైతు సంఘం మండల అధ్యక్షులు, కొండు సాయికుమార్, నారాయణ, రాజు, లక్ష్మి, నీల, సుమిత్ర, సునీత, విశ్రాంత, సావిత్రి, మధు, ముక్త, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ, వార్డు సభలను
# పకడ్బందిగా నిర్వహించాలి
### - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

నేటి నుండి ప్రారంభమైన గ్రామ, వార్డు సభల నిర్వహణపై హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి మంగళవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి





మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు నూతన పథకాల లబ్ధిదారుల జాబితా రూపకల్పనకు నేటి నుంచి ఈ నెల 24 తేదీ వరకు గ్రామ సభలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన గ్రామ సభల్లో ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి అమలు చేయబోవు ఇందిరమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కొరకు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను జిల్లాల వారిగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు గ్రామసభల్లో వివరించాలన్నారు. పథకాలకు అర్హులైనప్పటికీ సమగ్ర జాబితాలో పేర్లు రానివారి నుంచి దరఖాస్తులను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, గ్రామసభలను పకడ్బందిగా నిర్వహించాలని, పథకాల అమలుపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలన్నారు. ప్రజలు లేవనెత్తే అంశాలకు అధికారులు ఓపికగా వివరించాలని తెలిపారు. గ్రామసభల్లో ప్రజలకు సర్వే వివరాలను తెలుపాలన్నారు. పథకాల అమలు, సమగ్ర లబ్ధిదారుల జాబితాలో రూపకల్పనలో ప్రజల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి రోజు గ్రామ సభలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని తెలిపారు. తొలి రోజు గ్రామ సభల్లో భాగంగా నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు, రైతు భరోసా పథకాలకు ప్రాథమికంగా అర్హులను గుర్తించామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, జడ్పి సి ఈ ఓ గోవింద్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డి ఏ ఓ అంజిప్రసాద్, డిపిఓ శ్రీనివాస్, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా,ఉమెన్ వర్కింగ్ హాస్టల్ లో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పర్చుకోవాలి
### -మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్.

**మంచిర్యాల టౌన్, జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జోన్ పరిధిలోని షీ టీమ్స్,మహిళా పోలీస్ స్టేషన్,భరోసా సెంటర్ అధికారులు,సిబ్బంది తో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ డీసీపీ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్స్ ప్రధానంగా హాట్ స్పాట్స్‌ను ప్రతి రోజు సందర్శించడం,స్కూల్స్,కళాశాలలో అదేవిధంగా ప్రధాన కూడళ్ల వద్ద మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు,మహిళా యువతలో ఉండే హాస్టల్స్,ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్,ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలి అన్నారు.అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి అని,భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం,కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనె మనోధైర్యాన్ని కల్పించాలి అని అన్నారు.భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్,కౌన్సిలర్,మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి,వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలి అని అన్నారు.మహిళ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయినటువంటి కేసులలో,ఫ్యామిలీ కౌన్సిలింగ్ కు వచ్చేటువంటి కేసులలో భార్య భర్తల మధ్య గొడవలు సమస్యలు ఉన్నట్లయితే విడిపోవడంతో జరిగే అనర్థాలను వివరించాలని సర్దుకుపోతేనే సంసారం సాఫీగా సాగుతుందని నచ్చ చెప్పాలని,చిన్న సమస్యలకే తొందరపడి వీడి పోవద్దని కోర్టుల చుట్టూ తిరుగుతూ అన్ని విధాలా నష్టపోతున్నారని అన్నారు.భార్యాభర్తలిద్దరూ ఒకరికొకరు అర్థం చేసుకుంటే జీవితం బాగుంటుంది అని,కౌన్సిలింగ్ నిర్వహించి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జి మహిళా ఎస్సై హైమ, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## మహాసభలు జయప్రదం చేయాలి
### - సీపీఎం పార్టీ నాయకులు

వాంకిడి జనవరి 21సూర్య మేజర్ న్యూస్

ఈ నెల 25 నుంచి 28వ తేది వరకు సంగారెడ్డిలో నిర్వహించే సీపీఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సీపీఎం పార్టీ సమరశీల పోరాటాలు సాగిస్తుందని అన్నారు. జిల్లాలో అనేక సమస్యలపై పోరాటం సాగించడం జరిగిందని అన్నారు. మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున మహాసభలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొడిసెల కార్తిక్, దుర్గం నిఖిల్, జాడి తిరుపతి, వడ్లూరి శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

### ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# కెరీర్ గైడెన్స్ మోటివేషన్,తరగతులు నిర్వహణ

**భైంసా టౌన్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గౌరీ శంకర్ గార్డెన్‌లో ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో,ఇంపాక్ట్ వారి సహకారంతో భైంసా మండలంలోని పదవ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాటు యువత,నిరుద్యోగులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్, మోటివేషన్ తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్,నార్కోటిక్ ఎస్పీ సీతారాం,భైంసా సీఐ గోపీనాథ్,ఇంపాక్ట్ క్లబ్ నేషనల్ ప్రెసిడెంట్,ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ సోను,స్పీకర్ లు వేణు కళ్యాణ్,తిరునగిరి శ్రీహరి,ఇంపాక్ట్ ట్రైనర్




సతీష్ తూము,వీరమల్ల శ్రీధర్,అమొఘ్ దేశపతి,తదితరులు ఉన్నారు.ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు,ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు,యువతకు ప్రభావవంతమైన మార్గదర్శకత్వం అందించారు.కార్యక్రమ నిర్వహణలో సాయినాథ్, ప్రకాష్ పటేల్,హరి ప్రసాద్ కార్యక్రమ విజయవంతానికి తమ సహకారం అందించారు.

### ఓటు హక్కు పై విద్యార్థులకు
# అవగాహన కార్యక్రమం

**భైంసా టౌన్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా "నేడు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ నేడు ప్రజాస్వామ్యంలో ఓటు యువతకు వజ్రాయుధం లాంటిదని కావున దానిని సక్రమంగా వినియోగించుకుని సరైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన శాస్త్ర అధ్యాపకులు డా. భీమ్ రావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆరె రాజు, డా. ఓం ప్రకాష్ అధ్యాపకులు సురేందర్ ,రాజయ్య కిషన్ ,అర్షియలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించారు.



## బుద్దుని మార్గంతోనే ప్రపంచ శాంతి
### -జాతీయ బౌద్ధ బిక్షు సంఘం ప్రధాన కార్యదర్శి బదంత్ ధమ్మ సారథి



**వాంకిడి జనవరి 21సూర్య మేజర్ న్యూస్**

బుద్ధుడు చూపిన మార్గంతోనే ఆధునిక ప్రపంచంలో శాంతి నెలకొంటుందని భారతీయ బౌద్ధ బిక్షు సంఘం ప్రధాన కార్యదర్శి(నాగ్పూర్) బందంత్ ధమ్మ సారథి తెలిపారు.. మంగళవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో నిర్వహించిన ప్రవచన కార్యక్రమంలో పాల్గొని బుద్దుని బోధనాలను వివరించారు. గౌతమ బుద్ధుని ప్రేరణతోనే బీఆర్ అంబేద్కర్ గొప్ప వ్యక్తిగా, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని, ఈ విషయాన్ని కొలాంబో యూనివర్సిటీ ప్రకటించిందని అన్నారు. అలాగే ప్రతీ మనిషి శాంతి మార్గాన్ని అనుసరించడం ఈ ఆధునిక సమాజానికి ఎంతో అవసరమున్నదని తెలిపారు. నాగ్పూర్ దీక్ష భూమి బిక్షు భంతే రాహుల్ మాట్లాడుతూ సమాజంలో మూఢ నమ్మకాలు మనుషులను విజ్ఞానం వైపుకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాయని అన్నారు. వాంకిడిలో మార్చి 1 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే శ్రామ్నర్ ధమ్మ దీక్ష శిబిరాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని బౌద్ధ ధమ్మ దీక్ష మనిషిలో అనేక మార్పులను తీసుకువస్తుందని, ఇందులో భాగస్వాములై తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని సూచించారు. అనంతరం బిక్షువులను పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, నాయకులు విజయ్ ఉప్రె, విలాస్ భోబ్రగడె, దుర్గం సందీప్, మహేష్, రోషన్, రాజేశ్వర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారని జిన్నింగ్ మిల్స్
### - పత్తి అమ్ముకునేందుకు రైతన్న పాట్లు.
### - వ్యవసాయ శాఖ అధికారితో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతకం ఉంటేనే కొనుగోళ్ళు.- దళారుల కొమ్ము కాస్తున్న సీసీఐ అధికారులు జిన్నింగ్ మిల్ యజమానులు

**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:**



పత్తి అమ్ముకునేందుకు రైతన్న పాట్లు పడుతున్నాడు తాండూర్ మండలం రేపల్లివాడ పత్తి మిల్లు వద్ద రైతులను మిల్లు యజమానులు ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మంగళవారం రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సీసీఐ ద్వారా మద్దతు ధర వస్తుందని వెళ్తే దళారులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా నిబంధనలు మారుస్తూ ఇబ్బంది పెడుతున్నారని, ఒక్కరైతు దగ్గర 40 క్వింటలకన్న ఎక్కువ కొనమని అదికూడ వ్యవసాయ అధికారి సంతకముతో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐ సంతకం ఉంటేనే కొంటామని పత్తి అమ్ముకోవడానికి అద్దెకు వాహనాలు తీసుకొని వెలితే పత్తి కొనకుండా తమ వాహనాలను ఒక్కటి రెండు రోజులు పక్కన పెట్టేసి దళారుల వాహనాలను ముందుకు పంపి ఒక్కొక్కరికి రోజు రెండు ట్రిప్పుల అవకాశం ఇస్తున్నట్లు రైతులు బాధపడుతున్నారు. ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని సంబంధిత అధికారులకు చెబుదామంటే ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఫోన్ కాల్స్ కూడా లేపడం లేదని చెప్పారు. జిన్నింగ్ మిల్లు యజమానిని నిలదీయగా మా ఇష్టం మాకు సంబంధించిన వాహనాలకు ముందు అనుమతిస్తాం అవి అయిపోయాయక వేరేవారికి అవకాశం ఇస్తాం అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పున్నారని రైతన్నలు వాపోతున్నారు.